## మంత్రి వేములకు ప్రముఖుల పరామర్శ

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజులమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయనను వేల్పూర్‌లోని నివాసంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ దామోదర్‌రావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎంపీలు నామ నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ మధు, అటవీ అభివృద్ధిశాఖ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు పైడి రాకేశ్‌రెడ్డి, పలువురు ఉద్యోగ సంఘాల నేతలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. చర్చి సంఘం సభ్యులు మంజులమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

-వేల్పూర్, అక్టోబర్ 15





నస్రుల్లాబాద్‌లో సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బిచ్కుందలో పటాకులు కాల్చి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 'ప్రజల మ్యానిఫెస్టో'పై ఊరూరా సంబురాలు

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన మ్యానిఫెస్టోపై జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పలు మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు చేసుకొన్నారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మ్యానిఫెస్టోతో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తంచేశాయి.



రామారెడ్డిలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు





కామారెడ్డిలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



దోమకొండ మండలం ముత్యంపేటలో బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ



దోమకొండలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



పెద్ద కొడప్‌గల్‌లో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

